నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు





## సంక్షేమంలో సరికొత్త అధ్యయనం లెక్కించాలన్నదే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

### జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్

నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ జనవరి 26 : సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే ఈ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణలో భాగంగా 6 గ్యారంటీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం 75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ పట్టణంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవానికి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేశారు.

వివరాలు 2లో

# రసాభాసగా గణతంత్ర వేడుకలు

## నువ్వా నేనా అంటూ ఆధిపత్య ధోరణి ప్రదర్శించుకున్న ఇరుపార్టీల నాయకులు..





### రంగంలోకి దిగిన పోలీసులు

### ప్రధానోపాధ్యాయునితో జాతీయ జెండాను ఆవిష్కరింపజేసిన పోలీసులు

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జనవరి26: శాంతియుతంగా జరగాల్సిన గణతంత్ర వేడుకలు రసాభాసగా జరిగిన సంఘటన తొర్రూర్ మండలంలో వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్ళగా పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జెండా ఎగరవేస్తున్న క్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు గత ప్రభుత్వంలో ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి తొర్రూరు ప్రభుత్వ పాఠశాలలో 20 అడుగుల ఎత్తు 30 అడుగుల వెడల్పుతో 20 లక్షల రూపాయల నిధులతో భారీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దీని భద్రత కోసం ఫెన్సింగ్, గార్డెనింగ్, సీసీ కెమెరా పర్యవేక్షణను ఏర్పాటుచేసి తొర్రూరు పట్టణ రూపు రేఖలు మార్చి అతిపెద్ద జెండాగా రాష్ట్రములోని రెండవ స్థానంగా ఏర్పాటు చేస్తే మమ్మల్ని అడ్డుకోవడం జెండాను ఎగురవేయకుండా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులమైన మమ్ములను అవమానపరచడం మీకు ఎవరు ఇచ్చారని కాంగ్రెస్ వారితో వాగ్దానం చేయగా ఇది ప్రభుత్వ స్థలం ఏపార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ ఏ జెండా ఎగురవేయాలంటూ మీ పార్టీ ఆఫీస్‌లో జెండా ఎగురవేసుకొండంటూ కాంగ్రెస్ నాయకులిరువురి మధ్య వాగ్వదం చోటుచేసుకుని గొడవకు దారి తీసే పరిస్థితి నెలకొనడంతో సిఐ సత్యనారాయణ,ఎస్ఐ కే.జగదీష్ రంగ ప్రవేశం చేసి రసవత్తరంగా మారిన పరిస్థితులను సద్దుమణిగెల చేసి ప్రశాంత వాతావరణ నెలకొల్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుల చేత జాతీయ జెండాను ఎగుర వేయించడంలో సఫలీకృతులయ్యారు.







ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా..

# ఘనంగా గణతంత్ర వేడుకలు

## గ్రామాలు, పట్టణాలలో పురవీధుల గుండా విద్యార్థులతో ర్యాలీలు

## పలుచోట్ల జిల్లా ఉన్నతాధికారులు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు

వివరాలు 2లో

# సంక్షేమంలో సరికొత్త అధ్యయనం లెక్కించాలన్నదే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ జనవరి 26 :** సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే ఈ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణలో భాగంగా 6 గ్యారంటీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం 75వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ పట్టణంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవానికి జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేశారు. పోలీసుల గౌరవ వందనాన్ని జిల్లా ఎస్పీతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ప్రసంగిస్తూ... ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15వ తేదీన బ్రిటిష్ పాలన నుంచి విముక్తమైన భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు. ఆ రోజు నుండి భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛను, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని, అలాగే ప్రతి పౌరుడు దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడేలా భారత రాజ్యాంగం భాధ్యతలను కల్పించడం



జరిగిందన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడేలా, సంక్షేమంలో సరికొత్త అధ్యాయం లిఖించాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పట్టుదలగా ఉందన్నారు. ప్రజల ఉద్యమ ఆకాంక్షలు, ప్రజా సంక్షేమమే ఈ ప్రభుత్వ ప్రాధాన్యాలు, ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడం ప్రభుత్వ భాధ్యతగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పన, నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ తో పాటు రైతు భరోసా పథకం అమలు చేయడంలో భాగంగా చిన్న, సన్నకారు రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు జమ చేయడం, ఈ ప్రక్రియ ఇంకా కొనసాగుతోందన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలకపల్లి విద్యార్థులు రుద్రనేత్ర పాటకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమానికి మొదటి బహుమతి లభించగా, విశ్వశాంతి హై స్కూల్ చారగొండ విద్యార్థులు భగభగ మండే పాటకు నిర్వహించిన సంస్కృతి కార్యక్రమానికి రెండో బహుమతి లభించింది, తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల ఐనోల్ విద్యార్థులు జగతి సిగలో జాబిలమ్మ అనే పాటకు నృత్య ప్రదర్శనకు మూడో బహుమతి లభించింది. అనంతరం నిర్వహించిన శకటాల ప్రదర్శనలో మిషన్ భగీరథ శకటానికి మొదటి బహుమతి డిఆర్డిఏ నిర్వహించిన శకటానికి రెండో బహుమతి అటవీ శాఖ శకటానికి మూడో బహుమతి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 140 మంది అధికారులు, ఉద్యోగస్తులు వివిధ గ్రామాల సర్పంచులకు ఉత్తమ ఉద్యోగ ప్రశంసా పత్రాలను అందజేశారు. వివిధ శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను ఆయన తిలకించారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా ఉపాధ్యాయుడు గుడిపల్లి నిరంజన్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, కే సీతారామారావు, అదనపు ఎస్పి రామేశ్వర్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్ల కుటుంబ సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తహాశీల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

● జాతీయ జెండా ఎగురవేసిన తహాశీల్దార్ పిల్లి రాంప్రసాద్

**తిరుమలాయపాలెం,ఫోకస్ న్యూస్,జనవరి 26.:** తిరుమలాయపాలెం మండలంలోని తహాశీల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి తహసిల్దార్ పిల్లి రాంప్రసాద్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రపంచంలోనే అతిపెద్ద సువిశాలమైన రాజ్యాంగం భారత రాజ్యాంగం అని ఆయన అన్నారు.భారతదేశంలో రిపబ్లిక్ డే ఒక ప్రధాన జాతీయ వేడుకని, ఇది భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును సూచిస్తుందన్నారు,దేశం పూర్తిగా స్వయం ప్రతిపత్తి కలిగిన గణతంత్ర రాజ్యంగా అవతరించింది ఇదే రోజున అని ఆయన అన్నారు.జనవరి 26, 1950న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని. ఇది ఒక పెద్ద అడుగు ఎందుకంటే భారతదేశం ఇప్పుడు బ్రిటీష్ చట్టాల ద్వారా కాకుండా భారతీయులచే రూపొందించబడిన నియమాలచే పరిపాలించబడే దేశం అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గణతంత్ర దినోత్సవం ఎంతో ప్రాముఖ్యత కలిగినదని ఎందుకంటే ఇది భారతదేశం నిజంగా తన స్వంత చట్టాలు,ప్రభుత్వంపై పూర్తి



నియంత్రణను పొందిన క్షణాన్ని సూచిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండలం ఎంపీపీ బోడ మంగీలాల్, తిరుమలాయపాలెం సర్పంచ్ కొండాబాల వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసిల్దార్ నరసింహారావు,మండల వ్యవసాయ అధికారి ఎన్ సీతారామరెడ్డి,ఏ ఎస్ ఓ మధు, ఆర్ఐ లు వీరయ్య,ఎన్ లహరి,సీనియర్ పౌర సహాయ సమాచార అధికారి ఏ లక్ష్మణ్,ఎస్ కే సాదిక్,జూనియర్ అసిస్టెంట్స్ జాన్సీ, ఎస్.కె అజీజ్,రాధిక,జోత్స్నా ,ప్రభాషిణి,రెవిన్యూ సిబ్బంది, అనిల్,వెంకట్,నగేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మూగ జీవాల దాహార్తి తీర్చేందుకు ఐసిఐసిఐ ఫౌండేషన్ ద్వారా నీటి తొట్లు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జనవరి 26:**
అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోని ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు గ్రామాలలో లక్షలు వెచ్చించి సిఐసిఐ ఫౌండేషన్ ద్వారా నీటితోట్లను నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ఐసిఐసిఐ ఫౌండేషన్ అభివృద్ధి అధికారి కొట్టం లింగస్వామి మాట్లాడుతూ....... రైతులు తమ మూగజీవాలనుకు సమయానికి త్రాగునీరులు తాపేందుకు ముందుకు వచ్చి వాటి ఆరోగ్య భద్రత విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.



రైతులు పెంపు చేసుకున్న మూగజీవాలకు నీటి సౌకర్యం ఉండేందుకు గ్రామాలలో నీటి తోటను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మూగజీవాలు సమయానికి నీరును త్రాగడం వలన జబ్బుల బారిన పడకుండా ఆహారం అరుగుదల జరిగిపాలు సమృద్ధిగా ఇచ్చేందుకు మూగజీవాలు సహకరిస్తారన్నారు. అదేవిధంగా పాల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. శుక్రవారం మన్ననూరు గ్రామంలోని ఉన్న పశువుల కోసం ఏర్పాటుచేసిన నీటితోట్లను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ పేసిలిటేటర్ గంధం అంతయ్య, గ్రామ రైతులు దేశ పోగు నిరంజన్, దుమోర్ల మల్లయ్య, జక్క బాలయ్య, మద్దేల రామనాథం, కేసుముల్ల గురుమూర్తి లతోపాటు మరి కొంతమంది రైతులు పాల్గొన్నారు.

## ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర వేడుకలు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జనవరి 26:** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా ప్రధాన జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలతో పాటు మరికొన్ని ఉన్నత కార్యాలయం ముందు సంబంధిత జిల్లా కలెక్టర్లు, ఎస్పీ అధికారులు, ఆయా శాఖలకు సంబంధించిన ఉన్నత అధికారులు కార్యాలయం ముందు గణతంత్ర దినోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించుకున్నారు. ఉదయం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేసి గీతాలాపన పాడారు. అదేవిధంగా గ్రామాలు పట్టణాలలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తి నాయకులను స్మరించుకుంటూ పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. విద్యార్థులకు భారతమాత వేషధారణలతో పాటు స్వాతంత్ర సమరయోధులు వేషధారణ తో ర్యాలీ నిర్వహించారు. తమ తమ పిల్లలను గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలకు పంపించడం జరిగింది. అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా కోడలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శుక్రవారం ఉదయం గణతంత్ర వేడుకల సందర్భంగా ఎక్కడ చూసినా పండగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రధానోపాధ్యాయులు, వేడుకల్లో పాల్గొన్నారు. అదేవిధంగా అచ్చంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నియోజకవర్గ జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్ఆర్ విద్యా క్షేత్ర స్కూల్లో ఘనంగా రిపబ్లిక్ డే

● స్వతంత్ర సమరయోధుల వేషధారణలో చిన్నారులు

**నేటి ఫోకస్ న్యూస్ నల్లగొండ జనవరి 26 :** నల్లగొండ పట్టణ కేంద్రంలోని కేశజరజుపల్లే ఆర్ఆర్ విద్యా క్షేత్ర స్కూల్లో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవము వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ శర్మ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగినది. అదేవిధంగా పాఠశాలలో చదువుతున్న చిన్నారులు స్వాతంత్ర సమరయోధులైన భారతమాత, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, సీతారామరాజు, తదితర వేషధారణలో వేసుకొని ఆటపాటలతో అలరించినారు అదేవిధంగా విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ శర్మ భారత రాజ్యాంగం గురించి వారికి అర్థమయ్యే భాషలో వివరించడం జరిగినది తధానంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గొప్ప మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:** స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం మూల స్తంభాలుగా రాజ్యాంగాన్ని రూపొందించి,దేశంలోని అన్ని వర్గాల ప్రజలు కుల, మత బేధం లేకుండా, విద్య, వైద్య,ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో అభివృద్ధి చెందడానికి బాటలు వేసిన మహనీయులు డా. బి.ఆర్ అంబేద్కర్ అని నాచారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మేకల ముత్యం రెడ్డి అన్నారు 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాచారం డివిజన్ పార్టీ ఆఫీసులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతి సాయిజన్ శేఖర్ మరియు కట్ట బుచ్చన్న గౌడ్ పోగుల వెంకటరమణారెడ్డి స్వామి శేఖర్ రెడ్డి ప్రీతి రెడ్డి భాగ్య అర్జున్ చక్రపాణి కిట్టు తదితరులు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని భారత రాజ్యాంగ నిర్మాతకు నివాళులు

● మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ములే కేశవులు




**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి పోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జనవరి 26:** గణతంత్ర దినోత్సవంను పునస్కరించుకొని భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శుక్రవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మూలె కేశవులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బ్రిటిష్ పాలకుల చేతి నుంచి భారతదేశా ప్రజలకు స్వాతంత్రం వచ్చినాక ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల నిర్వీరమైన సమయంలో తన అనారోగ్యాన్ని లెక్క చేయక కుంద నూటికి 85% ఉన్న అణగారిన వర్గాల భవిష్యత్తు చేసిన మహానుభావుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల జీవితాలను దృష్టిలో పెట్టుకొని ముందు చూపు ఆలోచనతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలైన బహుజనులకు విద్య, ఉద్యోగ పరంగా ఎనలేని కృషి చేసి రాజ్యాంగంలో పొందుపరిచారు అన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించడం వలన ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగ ముందుకు వెళ్లే విధంగా ఎంతో కృషి చేశారన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందుతున్నరాన్నరు. చీకట్లో మగ్గుతున్న అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మన భారత రాజ్యాంగాన్ని ఒక పవిత్ర గ్రంథంగా తీర్చిదిద్ది. 1950. జనవరి 26న అధికారికంగా అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగ అన్ని హక్కులు కల్పించారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పాలకులు ఎలాంటి స్వార్థం లేకుండా భారత రాజ్యాంగాన్ని నిక్కచ్చిగా అమలు చేసినప్పుడే దేశంలో ప్రతి కుటుంబం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా పయనించాలని ఆయన డిమాండ్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పత్తి యాదయ్య, మంత్రి వెంకట్రాములు, ఎం కాంతారావు, ఎం శ్రీకాంత్, ఏ శ్రీనివాస్, సురేందర్, శాంతన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పి.యస్.హెచ్.డబ్ల్యా పారశాల యందు ఘనంగా జెండా ఆవిష్కరణ

● భారత రాజ్యాంగమే దేశ ప్రజలకు రక్ష న్యాయవాది బి. నాగరాజు

**నేటి ఫోకస్ న్యూస్ కుక్కడం జనవరి : 26** మాడ్గులపల్లి మండలంలోని కుక్కడం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. రిపబ్లిక్ డే సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు భారత రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి మొదటి మరియు రెండవ, మూడవ బహుమతులను అడ్వకేట్ బొంగరాల నాగరాజు అందించడం జరిగింది. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు బొంగరల నాగరాజుకి పుష్ప గుచ్చాం ఇచ్చి షాల్వాతో సత్కరించారు. ఈ ఘనతంత్ర్య వేడుకల్లో అడ్వకేట్ బొంగరాల నాగరాజు మాట్లాడుతూ నేడు దేశంలో కొన్ని శక్తులు ప్రశ్నించే వారి గొంతుకను నొక్కడానికి ప్రయత్నిస్తున్నాయని, అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారని, అవన్నీ కేవలం కొంతకాలం మాత్రమే సాగుతుందని అన్నారు. దేశ పౌరులందరికి రాజ్యాంగం రక్ష అని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగం ని చదివి వారి హక్కులు తెలుసుకోవాలని



కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సభ్యులు ఉరిబిండి వెంకన్న,గుడుగుంట్ల శ్రవణ్ కుమార్, వల్లపూదాసు కృష్ణ, బొంగరల చిన్న సోమయ్య, ఐ.యన్. టి.యూ.సి రాష్ట్ర నాయకులు నూకపంగా నాగయ్య, నకిరేకంటి చిట్టి బాబు, సైదులు, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రజెంటేషన్ అందించిన శెట్టిపోగు నాగరాజు

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,చింతకాని జనవరి 26:** చింతకాని మండలం అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శెట్టిపోగు నాగరాజు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా చింతకాని పోలిస్ స్టేషన్ ఎంపిడిఓ ఆఫీస్ తహశీల్దార్ ఆఫీస్ రాజ్యాంగం రాసించిన అంబెడ్కర్ చిత్ర పటాలను 3ఆఫీస్ లో ప్రజెంటేన్ చేయటం జరిగింది.అంబెడ్కర్ నాగరాజు మాట్లాడుతు కులమతం అనేది లేకుండ అందరూ సమాన హక్కుని పొంది ఉన్నారనీ అంటే అది రాజ్యాంగం వలనే సాధ్యపడింది.ఈ యొక్క కార్యక్రమలో చింతకాని ఎస్సై రాజేందర్, తహశ్లీరు రమేశ్, ఎంపిడిఓ ఆఫీసు సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు మాడుపల్లి భాస్కర్, కీలర్ మనోహర్, కిశోర్ ,గుండ్ల రాంబాబు, చింతకాని మనడల బీఎస్పీ అద్యక్షులు నవీన్,చింతకాని మండల మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు... అంబెడ్కర్ కమిటి సభ్యులు కె.వి, మల్లయ్య, పంబ శ్రీను, కిశోర్, నరపొగు పరశురామ్, భారత్, తిరుపతి రావు, వీరబాబు, సురేష్, నవీన్, నరేష్ , గోపీ, వెంకట రావు, పల్లరావు, చింతకాని ఎస్సీ కాలనీలో అంబెడ్కర్ నాగరాజు ఆధ్వర్యంలో జెండా



వెగర వెయ్యడం జరిగింది..అంబెడ్కర్ నాగరాజు నుఅధికార్లు మరియు ప్రజాప్రతినిధులు ప్రశచించడం జరిగింది..



## అచ్చంపేట కిరణం షాపు యజమానిపై కేసు నమోదు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్, జనవరి 26:** కిరాణం షాపుల్లో స్థాయికి మించి విచ్చలవిడిగా నాటు సారకు ఉపయోగించే బెల్లం, పట్టిక అద్భుతం ఎక్సైజ్ శాఖ అధికారులకు శుక్రవారం పట్టుబడడం జరిగిందని సీఐ కృష్ణయ్య తెలిపారు. అచ్చంపేట పట్టణంలోని కొత్త బస్టాండు దగ్గర ఉన్న సాయి కిరాణం యజమాని వి. సాయి ప్రసాద్ గతంలో కిరాణం షాపులో విచ్చలవిడిగా బెల్లం, పట్టిక అమ్మకాలు చేపడుతున్న విషయం పై బైండోవర్ కేసు నమోదు కావడం జరిగిందని సీఐ తెలిపారు. గణతంత్ర దినోత్సవం 26 జనవరి సందర్భంగా కిరాణం షాప్ లో విచ్చలవిడిగా బెల్లం, పట్టిక అమ్మకాలు చేపడుతున్న విషయం తెలుసుకొని ఎక్సైజ్ శాఖ ఎస్సై బాలరాజు అక్కడికి చేరుకుని యజమాని సాయి ప్రసాద్ పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రూ. 50 వేలు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై బాలరాజు మాట్లాడుతూ...... గ్రామాలలో విచ్చలవిడిగా నాటుసారకు సహకరిస్తూ కిరాణం షాపుల్లో బెల్లం, పట్టిక విక్రయాలు కొనసాగిస్తే ఎంతటి వారి పైన అయినా చట్టరీత్యా క్రిమినల్ కేసులు నమోదు చేయడం తప్పదన్నారు. కిరాణం షాపుల్లో ఇష్టానుసారంగా బెల్లం విక్రయిస్తే వారి పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

● జెండాను ఆవిష్కరించిన మండల అధ్యక్షులు ద్రోణచారీ



**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 26 :** 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మిర్యాలగూడ మండల కేంద్రంలో సుస్రుత గ్రామీణ వైద్యుల సంఘం కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షుడు బంధానకంటి ద్రోణాచారి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు డి.ఎస్.ఎన్ చారి, అధ్యక్షులు ద్రోణచారీ, కార్యదర్శి లక్ష్మణ్, రాష్ట్ర ఈ.సీ నెంబర్ మునీర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, డివిజన్ అధ్యక్షులు హుస్సేన్, ప్రధాన కార్యదర్శి ఉబ్బని రవి, జిల్లా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కూతుబుద్దీన్, గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిందు యక్ష గాన కళాకారుడు పద్మశ్రీ గడ్డం సమ్మయ్యని సన్మానించిన ఝాన్సీ యశస్విని రెడ్డి





**దేవరుప్పుల(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 26:** మండల కేంద్రం లోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మ శ్రీ అవార్డు ను ప్రకటించడం పట్ల పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శుక్రవారం గడ్డం సమ్మయ్య సన్మానించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతరించిపోతున్న చిందు యక్షగాన కళకు సమ్మయ్య జీవం పోస్తున్నారాని గుర్తు చేశారు. అంతే కాకుండా పాలకుర్తి నియోజకవర్గం అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సమ్మయ్య కు జాతీయ స్థాయిలో పద్మ శ్రీ అవార్డు రావడం పట్ల ఆనందంగా ఉందన్నారు. తెలంగాణలో గడ్డం.సమ్మయ్య యక్షగానం కళలో సుప్రసిద్ధ వ్యక్తి. సామాజిక సమస్యలను యక్షగానంలో ప్రదర్శిస్తూ ప్రజలను చైతన్యవంతం చేశారన్నారు. వ్యవసాయకూలీగా జీవితాన్ని ప్రారంభించిన సమ్మయ్య, తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా నేర్చుకున్నారని గడిచిన అయిదు దశాబ్దాలుగా 19వేల నాటకాలను ప్రదర్శించి పాలకుర్తి నియోజకవర్గానికి పేరు ప్రతిష్టలు తెచ్చిన గొప్ప వ్యక్తి అని అభినందించారు.

**పాలకుర్తి ప్రాంతానికి పద్మశ్రీ రావడం హర్షణీయం..**

పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ అవార్డు రావడం హర్షణీయం. గ్రామీణ కళారూపాలకు జీవం పోసి దేశవ్యాప్తంగా పేరుతెచ్చేలా పాటుపడిన సమ్మయ్య కృషి చరిత్రలో నిలుస్తుంది.

**మురిసిపోతున్న అప్పిరెడ్డిపల్లె**

మారుమూల పల్లె అప్పిరెడ్డిపల్లె ఇప్పుడు మురిసిపోతోంది. విశాలమైన భారత్‌లో తమ గ్రామకళాకారుడికి పద్మశ్రీ పురస్కారం రావడంతో పల్లె కళాకారులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చిన్నతనం నుంచి తన కళారూపాలతో నిత్యం తిరిగే సమ్మయ్యకు అరుదైన విశిష్ట అవార్డు రావడం పట్ల సాంస్కృతిక రంగాలకు నిలయమైన ఓరుగల్లు చిందులేస్తోంది. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# గణతంత్ర రాజ్యం అంటే.. ప్రజలే ప్రభుత్వము, ప్రభుత్వమే ప్రజలు..!





**ఎస్ ఆర్ డి జి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి : 26** భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు. స్థానిక ఎస్ ఆర్ డి జి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు జాతీయ నాయకుల వేషాధనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమానికి పట్టణంలోని ప్రముఖ కంటి వైద్య నిపుణులు శ్రీమతి గౌరు వాసవి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, విద్యార్థులు కష్టపడి చదివి తమ యొక్క తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు అదేవిధంగా క్రీడలు మానసికల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పుట్టల శ్రీనివాస్, జాతీయ నాయకులకు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం పతాకావిష్కరణ చేసి, విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇటీవల మధ్యప్రదేశ్ లో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ ఐ తైక్వోండో నేషనల్ ఛాంపియన్ షిప్ లో రజక పథకం సాధించిన ఐదవ తరగతి విద్యార్థి మాయరా కుల్సుం ను మరియు స్టేట్ చాంపియన్ షిప్ స్వర్ణ పథకం సాధించిన జూనైరా లను గౌరు వాసవి తో కలిసి సన్మానించి, పాఠశాల యాజమాన్యం తరపున అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా గణతంత్ర దినోత్సవం గురించి విద్యార్థులకు తెలియజేస్తూ, భారతదేశ చరిత్రలో జనవరి 26, 1950వ సంవత్సరం భారతీయులందరం గుర్తు పెట్టుకోవాల్సిన అతి ముఖ్యమైన రోజు. 200 సంవత్సరాలపాటు బ్రిటీష్‌వారి పరిపాలనలో మగ్గిన మన దేశానికి మన దేశానికి ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం వచ్చింది. అప్పటివరకూ మనదేశ పరిపాలనా విధానం పూర్తిగా బ్రిటీష్ రాజ్యాంగం ప్రకారం జరిగేది. వారిని మనదేశం నుంచి వెళ్లగొట్టిన తరువాత మన దేశాన్ని మనమే పరిపాలించుకునేందుకు ఒక రాజ్యాంగాన్ని తయారు చేసుకోవాల్సి వచ్చింది. అలా.. 1950, జనవరి 26న రాజ్యాంగం నిర్మించబడి, డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ మొట్టమొదటి రాష్ట్రపతిగా, భారతదేశం పూర్తి గణతంత్ర దేశం అయ్యింది. ఆ రోజు నుంచి భారతదేశం పూర్తిగా ప్రజా ప్రభుత్వంగా రూపుదిద్దుకుంది. గణతంత్ర రాజ్యం అంటే.. ప్రజలే ప్రభుత్వము, ప్రభుత్వమే ప్రజలు అని అర్థం. కాగా.. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు ఎంతోమంది మేధావులు, ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించారు. ఎన్నో రకాల అంశాలతో చాలాకాలంపాటు రాజ్యాంగ ఏర్పాటుకు కృషిచేసి రూపొందించారు. రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. 1947 ఆగస్టు 29న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఛైర్మన్‌గా రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పాటయ్యింది. అనేక సవరణల అనంతరం 1949 నవంబరు 26న భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలంలో పూర్తి చేసిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తింపు పొందింది ఇలా తయారైన రాజ్యాంగాన్ని 1950 జనవరి 26వ తేదీ నుంచి అమలుజరిపారు. ఆనాటి నుంచి భారతదేశము "సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర" రాజ్యంగా అవతరించబడింది. అప్పటినుంచి ఈరోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నాము. అని అన్నారు అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సరస్వతి, విజయలక్ష్మి, రమేష్, అశోక్ రామకృష్ణ ,రఫీ ,ప్రమోద్, అజ్గర్ శ్రావణి, వాణి, వసంత, నేహా నాగలక్ష్మి, సుధా, అరుణ రమ్య ,అనిత ,శోభ శిరీష ,శిరీష రెడ్డి , పాలడుగు శ్రావణి, పి ఇ టి దుర్గాప్రసాద్. విద్యార్థులు మరియు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చోప్పకట్లపాలెం గ్రామ పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 26:** చోప్పకట్లపాలెం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రాథమిక పాఠశాల విద్యార్థుల మధ్య జాతీయ జెండాను ప్రధానోపాధ్యాయులు కృష్ణ ప్రసాద్ ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు,వైస్ సర్పంచ్ బోయినపల్లి వెంకటేశ్వర్లు,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అనిత,కళ్యాణి,అంగన్వాడి టీచర్ కోటపర్తి రమాదేవి,గ్రామ సెక్రెటరీ,గ్రామ పెద్దలు పంచాయతీ కార్యాలయం వర్కర్స్ సిబ్బంది మరియు యువత తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా క్రీడోత్సవాలకు గుడి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన బత్తుల యాకయ్య



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 26:** మండల కేంద్రంలోని వెలికట్ట గ్రామంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా క్రీడలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు ఐదువేల రూపాయలు బహుమతితో పాటు , వెలికట్ట గ్రామంలో ఆంజనేయస్వామి గుడి నిర్మాణం కోసం అక్షరాల ఒక లక్ష రూపాయలు తనవంతు సహాయంగా , ఎంపీటీసీ బత్తుల మల్లమ్మ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బత్తుల యాకయ్య ఆలయ కమిటీకి అందజేసినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో, గ్రామ ప్రజలు జెడ్ పి ఎస్ ఎస్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గారు మాజీ సర్పంచ్ దామోదర్ రావు స్కూల్ స్టాప్ దేశ గాని బిక్షపతి ప్రతి కంఠం కిరణ్ రాజ్ గారు అన్నపురం వెంకన్న దీకొండ యాకన్న నరసయ్య మహేశ్వర చారి ప్రవీణ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తి గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 26:** జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పసుపులేటి చంద్ర శేఖర ప్రసాద్,పోలీసు వారితో గౌరవ వందనం స్వీకరించిన అనంతరం,సబ్ జడ్జి సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ప్రభుత్వ న్యాయవాదులు, సీనియర్ న్యాయవాదులు, కోర్టు కార్యాలయ సూపరిండెండెంట్, సబాడినేటర్లు,కోర్టు సిబ్బంది. తదితరులు అందరూ ముందుగా మహనీయ మహాత్ములకు పూలతో స్మరించిన అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్ర శేఖర ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మహనీయ మహాత్ములను గుర్తు చేస్తూ భూమి మీద పుట్టిన ప్రతి వాళ్లు కూడా దేశం మనకేమిచ్చిందని ప్రతివారు ప్రధమంగా ప్రశ్నిస్తూనే ఉంటారని రాజ్యాంగంలో ప్రాథమికంగా రకరకాల హక్కులను కల్పించారన్నారు.ప్రతి ఒక్కరు బాధ్యతలను నిర్వహించినప్పుడు మాత్రమే హక్కులను కాపాడుతామనేది నా యొక్క ప్రగాఢ సూచన అని నమ్మకం.దానిలో భాగంగా మనందరికీ కల్పించినటువంటి అదృష్టం ఏంటంటే లీగల్ ఫెర్టిలిటీలో మనం ఉన్నాం.వివిధ మిగతా శాఖలు,ప్రజానీకానికి కానీ,వివిధ సంఘానికి,మిగతా సొసైటీ సేవ చేయటానికి మనకు కల్పించినటువంటి అదృష్టాన్ని లీగల్ గా అడ్వకేట్స్,ఆఫీసర్లు,ఉద్యోగులు,స్టాప్ కానీయండి.ఈ సొసైటీ కి న్యాయవ్యవస్థ ద్వారా రాజ్యాంగానికి కల్పించినటువంటి హక్కులు వీటన్నింటినీ కూడా నిర్వర్తించడానికి ప్రజలకు అందేటట్లుగా చేసేందుకు మనకు అదృష్టం కలిగినందుకు నిజంగా మనం చాలా గర్వపడాలన్నారు.వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ప్రతి వాళ్లు కూడా నా విధులు ఏమిటి నేను,నా బాధ్యత ఏమిటి,నేనేం చేయాలి.అని ప్రతి వాళ్లు గుర్తుపెట్టుకొని మసగ్గలిగితే అప్పుడు నాకు కావాల్సిన హక్కులు ఏమిటి అని మనం సాధించవచ్చాన్నరు.అందుకోసమని ప్రతి వాళ్లు సహృదయంతో,ఆలోచించి, స్వార్థం ఎవరికైనా ఉంటుంది. కాదని నేను అనను.అన్ని ఏది ఉన్నప్పటికీని మన స్వార్థం మనం చూసిన కూడా సమాజానికి సేవ చేయాల్సిన బాధ్యత ప్రతి పౌరుడికి ఉందని గుర్తుపెట్టుకోవాలని తెలిపారు. అందరికీ మరొకసారి గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపి బార్ అసోసియేషన్ వారు నిర్వహించిన క్రీడా పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులను ప్రధాన న్యాయమూర్తి, మిగత న్యాయ మూర్తులతో పాటు,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా అందజేశారు.

# ఆదరణ ఫౌండేషన్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**(నేటి ఫోకస్ న్యూస్)ప్రతినిధి మాగి ముఖేష్,మధిర జనవరి 26:** మధిర పట్టణంలోని గ్రేటర్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు చల్లా సత్యనారాయణ అధ్యక్షతన పట్టణంలోని నిస్సి హరిని ఆదరణ ఫౌండేషన్ నందు 75వ రిపబ్లిక్ డే వేడుకలలో భాగంగా జాతీయ జెండా ఎగరవేసి ఆదరణ ఫౌండేషన్ లోని అభాగ్యులకు వికలాంగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చల్ల సత్యనారాయణ మాట్లాడుతూ ముందుగా నిసిహారునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రిపబ్లిక్ డే సందర్భంగా జెండా ఎగరవేసే అవకాశం కల్పించినందుకు అదేవిధంగా ఎంతోమంది వికలాంగులకు అభాగ్యులకు చేరదీసి వారి బాగోగులు చూసుకుంటున్న నిశ్రీహానికి ప్రతి ఒక్కరూ అనేక రకాలుగా సహాయపడి చేయూతనివ్వడానికి ముందుగా రావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ వాసి క్లబ్ వేముల నవీన్ కుమార్,మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాద్ రావు, వందనపు శ్రీనివాసరావు, ఇరుకుళ్ళ సురేష్, యూత్ వాసవి క్లబ్ అధ్యక్షులు చెదే అయ్యప్ప, రఘు వనిత వాసవి క్లబ్ సభ్యులు వేముల లక్ష్మి , కళ్యాణి, రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి ,వెంకన్న ,గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బల్మూరి వెంకట్‌కు శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకులు

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 26**



ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎన్ ఎస్ యుఐ నాయకుడు బల్మూరు వెంకట్ ను హైదరాబాదులోని తన ఆఫీసులో అచ్చంపేట ఎన్ఎస్‌యుఐ తాలూకా అధ్యక్షులు రామావత్ సంతోష్ తన బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతగానో కష్టపడి తన వంతు పాత్రను పోషించి పార్టీ గెలుపు కోసం పని చేసినందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు గుర్తించి బల్మూరి వెంకట్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎమ్మెల్సీగా ఇవ్వడం పట్ల సంతోషాన్ని భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొనడం జరిగినది.

# ప్రభుత్వ గిరిజన వసతి గృహాల్లో రెపరెపలాడిన తీరంగ జెండా

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 26**



నాగర్ కర్నూలు జిల్లా గిరిజన వసతి గృహాలలో గిరిజన విద్యార్థులతో నిత్యం కళకళలాడే వసతి గృహాల్లో 75వ గణతంత్ర దినోత్సవం రంగ రంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి జై రాజేందర్ ఆధ్వర్యంలో అచ్చంపేట లోని తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ కళాశాల వసతి గృహములో, అదేవిధంగా మన్ననూరు వసతి గృహంలో తీరంగ జెండాను ఎగిరేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధులు స్వాతంత్రం కోసము చేసిన వారి త్యాగాల గురించి అదేవిధంగా రాజ్యాంగం అమలు కోసం కష్టపడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడుతనూరి మల్లేష్, సీనియర్ ఉపాధ్యాయులు ముత్యాలు, ఏం పాండు, మోతిలాల్, శోభా, పార్వతమ్మ, 4వ తరగతి ఉద్యోగస్తులు మద్దెల సురేందర్, మూడవత్ రాంజీ, సభావాట్ రామ్లాల్, రాతలావత్ పద్మ, భాగ్యమ్మతదితరులు పాల్గొన్నారు.

# అవసరార్థులను ఆదుకుంటాం

## ● పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 26:** నియోజకవర్గంలోని అవసరార్థులను అన్ని విధాల ఆదుకుంటామని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని కర్కాల గ్రామంలో పేదరికంతో అల్లాడుతున్న చిదిరాల సోమలక్ష్మి, కమలమ్మలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డిలు అండగా నిలిచారు. వారి పరిస్థితిని స్థానికులు కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలు శుక్రవారం బాధితులను కలిసి బియ్యం, ఇతర నిత్యవసర సరుకులు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అసెంబ్లీ ఎన్నికల్లో పేదలు , సామాన్యులు కాంగ్రెస్ కు అండగా నిలిచారని, న్యాయాన్ని గెలిపించారని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. పాలకుర్తి నియోజకవర్గం లో పేదలకు సంక్షేమ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పేదరికంతో ఎవరు మరణించకూడదనేది తమ ఉద్దేశమని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ ఉండదని, నియోజకవర్గ ప్రగతి నిరంతరం కొనసాగుతుందన్నారు. త్వరలో ఇందిరమ్మ గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గానికి తొలి విడత రూ. 10 కోట్లు కేటాయించేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,గంజి ప్రసాద్ రెడ్డి, ఎర్ర మల్లారెడ్డి, రావుల కిషన్ రెడ్డి, తోట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గోవిందపురం ఏ గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 26:** గోవిందాపురం ఏ సర్పంచ్ బాగం శ్రీనువాసరావు జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా గ్రామ పంచాయితీ ఆఫీసు వద్ద జాతీయ పతాకం ఎగురవేసిన సర్పంచ్ బాగం శ్రీనువాసరావు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కావురి జనార్ధనరావు పోటు భాస్కరరావు కావురి మధుసూదన్ రావు వడ్డే బోయిన వెంకటేశ్వర్లు వడ్డే బోయిన బసవయ్య షేక్ ఖాశిం అంగన్వాడి టీచర్లు భాగం లక్ష్మి ఇస్రం నాగేంద్రమ్మ ఆశ వర్కర్ ఇస్త్రం దేవమణీ ఐకెపి సిబ్బంది దారెల్లి విజయమ్మ స్కూల్ సార్ శ్రీనివాసరావు సార్ మరియు స్కూల్ పిల్లలు మోటమర్రి సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కావూరి శంకర్రావు గ్రామపంచాయతీ ఇంచార్జీ కార్యదర్శి పరశురాం గ్రామపంచాయతీ సిబ్బంది దారా సురేష్ దారా రాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.